**06–02–2020**

**అమరావతి**

# సచివాలయంలో స్టేట్ క్రెడిట్ సెమినార్

- అమరావతి : హాజరైన మంత్రి కన్నబాబు,సీఎస్ నీలం సాహ్ని, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.సెల్వరాజ్, నాబార్డ్ జనరల్ మేనేజర్ ప్రభాకర్ బెహరా, వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు హాజరు
- 2020–21 నాటికి స్టేట్ ఫోకస్ పేపర్‌ను విడుదలచేసిన ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి
- 2020–21లో రూ.1,34,402.52 కోట్ల రూపాయలను వ్యవసాయ రుణాలుగా ఫోకస్ పేపర్‌లో పేర్కొన్న నాబార్డ్
- మొత్తంగా ప్రాధమికరంగానికి రూ.2,11,865.38 కోట్ల రూపాయలు రుణాలుగా ఫోకస్ పేపర్‌లో పేర్కొన్న నాబార్డ్

**నాబార్డ్ నిర్వహించిన స్టేట్ క్రెడిట్ సెమినార్‌లో ముఖ్యమంత్రి:**

- ఈ రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం : ముఖ్యమంత్రి వైయస్.జగన్
- 62 శాతం మంది ప్రజలు వ్యవసాయంమీద ఆధారపడి ఉన్నారు:సీఎం
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు అపారమైన అవకాశాలున్న రాష్ట్రం: సీఎం
- ఆక్వా, ఫిషరీస్ లాంటి వ్యవసాయ అనుబంధ రంగాల్లో నంబర్ ఒన్‌గా ఉన్నాం: సీఎం
- దేశం మొత్తం ఇప్పుడు మాంద్యాన్ని ఎదుర్కొంటోంది: సీఎం
- దీని ప్రభావం మొదటగా ప్రాథమిక రంగాలపైనే అంటే వ్యవసాయం పైనే ఆధారపడి ఉంటుంది: సీఎం
- మెజార్టీ సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించే ఈ రంగంపైనే దృష్టిపెట్టాలి: సీఎం
- మేం చేపట్టిన పథకాలు... గతంలో ఎక్కడా అమలు చేయలేదు, లేవు : సీఎం

- రైతు భరోసా కింద 46 లక్షలమంది రైతులను ఆదుకున్నాం: సీఎం
- 69శాతం మంది రైతులకు ఒక హెక్టార్ కన్నా తక్కువ భూమే ఉంది: సీఎం
- సగం హెక్టార్ కన్నా ఉన్న రైతులు 50 శాతం మంది ఉన్నారు: సీఎం
- వీరికి ఏటా రూ.13500లు రైతు భరోసా కింద అందిస్తున్నాం: సీఎం
- 80శాతం వ్యవసాయపెట్టుబడులు సమకూరుస్తున్నాం: సీఎం
- ఇది వారికెంతో ఊరటనిచ్చే అంశం: సీఎం
- వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం : సీఎం
- అలాగే రైతులు కట్టాల్సిన భీమా ప్రీమియంను ప్రభుత్వమే కడుతుంది: సీఎం
- ఆ భారం రైతులమీద లేకుండా చేశాం: సీఎం
- రూ. 3వేల కోట్ల రూపాయలను ధరల స్థిరీకరణ నిధికోసం పెట్టాం: సీఎం
- ఏ రైతు కూడా నష్టపోకుండా ఆదుకోవడానికే ఈ నిధి పెట్టాం: సీఎం
- అన్ని పంటలకూ కనీస మద్దతు ధరలు ప్రకటించాం: సీఎం
- ఈ ధరలకన్నా తక్కువకు అమ్ముకునే పరిస్థితి ఉంటే.. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుంటోంది: సీఎం
- దీనివల్ల మార్కెట్‌లో పోటీని పెంచేలా, ధరలు పడిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం: సీఎం
- ప్రతి 2వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయాన్ని పెట్టాం, 10 మంది ఉద్యోగులు ఇందులో ఉంటారు: సీఎం
- దీనికి పక్కనే సుమారు 11వేలకుపైగా రైతు భరోసా కేంద్రాలను పెడుతున్నాం: సీఎం
- ఇది చాలా ముఖ్యమైన కార్యక్రమం: సీఎం
- అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టికల్చర్ అసిస్టెంట్, ఫిషరీస్ అసిస్టెంట్, ఆక్వా అసిస్టెంట్లను ఈ గ్రామ సచివాలయాల్లో పెట్టాం: సీఎం
- వీరు రైతులకు అండగా ఉంటారు, ఉత్తమ యాజమాన్య పద్ధతులపై వారికి తోడుగా ఉంటారు: సీఎం
- రైతులకు మార్గనిర్దేశం చేస్తారు : సీఎం

- అలాగే రైతు భరోసా కేంద్రాల్లో కియోస్క్ ఉంటుంది, ఇంటర్నెట్ ఉంటుంది, నాణ్యమైన, ప్రభుత్వం పరీక్షించిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతారు: సీఎం
- వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. మండలాల వారీగా హబ్‌లను ఈ కంపెనీలు ఏర్పాటు చేస్తాయి: సీఎం
- ఆర్డర్ ఇచ్చి 24–48 గంటల్లోగా రైతులకు కావాల్సినవి అందుతాయి: సీఎం
- అంతేకాదు.. సేకరణ కేంద్రాలుగా కూడా రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తాయి: సీఎం
- ఏ పంట వేసుకోవాలన్న దానిపై సలహాలు ఇస్తాయి: సీఎం
- ఎక్కడైనా ధర పడిపోతే.. ఈరైతు భరోసా కేంద్రాల ద్వారా ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులను కాపాడుతుంది: సీఎం
- దీనిపై ఈ ఉదయమే సమీక్ష చేశాను : సీఎం
- వచ్చే ఖరీఫ్ నాటికి 11వేలకుపైగా రైతు భరోసా కేంద్రాలు సిద్ధం అవుతాయి: సీఎం
- అలాగే ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకునేందుకు విపత్తు నిధినికూడా పెట్టాం: సీఎం
- ఈ కార్యక్రమాలకు నాబార్డు సహకారం కావాలి: సీఎం
- ఇప్పటికే కొన్ని కార్యక్రమాల్లో సహకారం అందిస్తున్నారు: సీఎం
- అలాగే అగ్రిలాబ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నాం: సీఎం
- దీనికి సహకరిస్తున్నందుకు నాబార్డ్ కు ధన్యవాదాలు : సీఎం
- రాష్ట్రంలో సరిపడా గోదాములు అందుబాటులో లేవు: సీఎం
- కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను ఉంచడానికి సరైన స్థలం లేదు: సీఎం
- అలాగే కోల్డ్ స్టోరేజీ సదుపాయాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాల్సి ఉంది: సీఎం
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికీ ఫుడ్ ప్రాససింగ్ జోన్స్ పెట్టే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టాం: సీఎం
- తర్వాత నెమ్మదిగా నియోజకవర్గాల స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాలు చేసున్నాం: సీఎం
- రైతులకు కిసాన్ క్రెడిట్‌కార్డులు అందాలి: సీఎం

- ఈ కిసాన్ క్రెడిట్ కార్డులను రైతు భరోసా కేంద్రాలకు లింక్ చేసేలా చూడాలి: సీఎం
- దీనివల్ల వ్యవసాయ రంగంలో మంచి ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుంది: సీఎం
- అలాగే సున్నా వడ్డీకి రుణాలు కూడా అందిస్తున్నాం: సీఎం
- చిన్న చిన్నవ్యాపారాలు చేసుకునేవారికి రుణాలు ఇవ్వాలి: సీఎం
- వీరి మీద పెద్ద మొత్తంలో వడ్డీలు వేస్తున్నారు: సీఎం
- ప్రభుత్వం వైపునుంచి కట్టాల్సిన వడ్డీలు కడతాం: సీఎం
- ఒక్కో నియోజకవర్గంలో కనీసం 5వేలమంది ఉంటారనుకుంటే.. వీరందరికీ క్రెడిట్‌కార్డులు ఇచ్చి... రూ.10వేల చొప్పున రుణాలు అందిస్తే వారికి మంచి జరుగుతుంది: సీఎం
- వీరిని గ్రామ సచివాలయాలకు లేదా స్వయం సహాయ సంఘాలకు లింక్ చేయొచ్చు: సీఎం
- మనం సహాయం చేయగలిగితే వారి జీవితాలు మెరుగుపడతాయి: సీఎం
- పోలవరం ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యతతో కూడినది: సీఎం
- రాష్ట్రానికి గుండెకాయ లాంటిది, జీవనాడి లాంటిది: సీఎం
- కృష్ణాలో నీళ్లు రావడంలేదు, మరోవైపు గోదావరిలో నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి: సీఎం
- మేం 5వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తే.. దానిపైవడ్డీ సుమారుగా రూ.500 కోట్లకుపైగా కడుతున్నాం: సీఎం
- సకాలానికి డబ్బులు రావడంలేదు: సీఎం
- ఇప్పుడు ఇచ్చిన సుమారు 1800 కోట్లకుపైగా డబ్బులు కూడా నాబార్డు నుంచి పీపీఏకి వెళ్లాయి... అవి ఇంకా రాలేదు: సీఎం
- ఈ సమస్యలను తీర్చేలా.. పూర్తిస్థాయి సహకారం కావాలి: సీఎం
- 2021కు కావాలంటే శరవేంగా పనులు పూర్తిచేయాలి: సీఎం
- కనీసం ఏడాదికి రూ.10వేల కోట్ల చొప్పున ఆర్ అండ్ ఆర్ కింద కావాలి: సీఎం
- సివిల్ పనులకోసం ఈ ఏడాదే రూ.6వేల కోట్లు కావాలి: సీఎం
- ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ కావాలని కోరుతున్నా: సీఎం

**సదస్సులో వ్యవసాయ శాఖమంత్రి కురసాల కన్నబాబు:**

- వ్యవసాయరంగంలో వినూత్న మార్పులను ముఖ్యమంత్రి కోరుకుంటున్నారు: వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు
- వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువ జోడించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు: మంత్రి కురసాల కన్నబాబు
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నాం: మంత్రి కురసాల కన్నబాబు
- స్టోరేజీ కెపాసిటీని కూడా పెంచడానికి ప్రయత్నాలు చేస్తున్నారు: మంత్రి కురసాల కన్నబాబు
- ప్రతి మండలాలకు కనీసం 5వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉండాలని కోరుతున్నారు: మంత్రి కురసాల కన్నబాబు
- కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలుచేస్తున్నాం: మంత్రి కురసాల కన్నబాబు
- ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను పెడుతున్నాం: మంత్రి కురసాల కన్నబాబు
- రైతు భరోసా కేంద్రాలు మా ముఖ్యమంత్రిగారి మానస పుత్రికలు: మంత్రి కురసాల కన్నబాబు
- దీనికి నాబార్డ్ సహకారం అందించాలి: మంత్రి కురసాల కన్నబాబు

**సదస్సులో ప్రధాన సలహాదారు అజేయ కల్లాం:**

- గ్రామ సచివాలయాలు పెట్టాం: ప్రధాన సలహాదారు అజేయకల్లాం
- ప్రతి గ్రామ సచివాలయంలో 10 మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు: అజేయకల్లాం
- ఈ బలమైన వ్యవస్థను వాడుకోవాలి: అజేయకల్లాం
- కిసాన్‌క్రెడిట్ కార్డుల జారీ ద్వారా ఈ వ్యవస్థను వాడుకుని రైతులకు సులభంగా రుణాలు ఇవ్వొచ్చు: అజేయకల్లాం
- అలాగే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారిని కూడా ఆదుకోవాలి: అజేయకల్లాం

**నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్:**

- రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది: నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్
- నవరత్నాల కార్యక్రమాలను చేపడుతోంది: నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్
- రైతు భరోసా, వడ్డీలేని రుణాలు ఇతరత్రా కార్యక్రమాలను రైతులకోసం చేపడుతోంది: నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్
- ఇవన్నీ కూడా రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే కార్యక్రమాలు: నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్
- ధరలస్థిరీకరణ నిధిని, ప్రకృతి వైపరీత్యాల నిధిని పెట్టి రాష్ట్రం మార్గదర్శకంగా నిలిచింది: నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్
- ప్రాథమిక రంగానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం: నాబార్డ్  చీఫ్ జనరల్ మేనేజర్ సెల్వరాజ్

.............